# ఇ–కర్షక్ (పంట నమోదు ప్రక్రియ) మార్గదర్శకాలు

- ప్రతి సంవత్సరం ఖరీఫ్ మరియు రబీ పంట కాలాల్లో తప్పనిసరిగా ఇ–కర్షక్ కార్యక్రమములో రైతులు వేసిన పంటలను నమోదు చేయాలి.
- వ్యవసాయ ప్రణాళిక, ఇన్‌పుట్స్, ఋణ ప్రణాళిక వంటి వాటితో పాటుగా వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ (ధాన్యం, మొక్కజొన్న, ప్రత్తి, మిరప, అపరాలు మొదలగునవి (MSP/MIS Operations) పంట నష్టాల తాలుకు ఇన్‌పుట్ సబ్సిడీ (పెట్టుబడి రాయితీ), పంటల బీమా పథకము తదితర కార్యక్రమాలకు ఇ–కర్షక్ నమోదు సమాచారాన్ని ఉపయోగించటం జరుగుతుంది. కనుక ఈ కార్యక్రమాన్ని అత్యంత జాగ్రత్తతో, తప్పు సమాచారమునకు అవకాశం లేకుండా నమోదు చేయవలసిన అవసరం ఎంతైన ఉంది.

**ఇ–కర్షక్ నమోదు చేయటం:**

- గ్రామ సచివాలయంలో ఉన్న వి.ఎ.ఎ/హెచ్.ఎ/యస్.ఎ.ఎ వి.ఆర్.ఓ ల సమన్వయంతో తమ పరిధిలో ఉన్న రైతులు తాము వేసిన పంటల తాలుకు వివరాలను మొబైల్ అప్లికేషన్ నందు నమోదు చేయాలి.
- సీజను వారీగా ఖరీఫ్,రబీ మరియు వేసవి పంట కాలంలో విడివిడిగా నమోదు చేయాలి.
- సదరు గ్రామ సచివాలయ స్థాయి నమోదు ప్రక్రియను సంబంధిత వ్యవసాయ అధికారి పర్యవేక్షించి నమోదయిన డేటాను తప్పనిసరిగా ఎప్పటికప్పుడు అధీకృతము చేయవలసి ఉంటుంది.
- సంబంధిత సహాయ వ్యవసాయ సంచాలకులు మరియు జిల్లా జె.డి.ఏ కార్యాలయమునందలి ఒక భాధ్యతయుత అధికారి ఎప్పటికప్పుడు తప్పని సరిగా పర్యవేక్షించవలసి ఉంటుంది.
- ఇందుకుగాను జిల్లా జె.డి.ఏ గారు తమ కార్యాలయంలో పనిచేయుచున్న ఒక నోడల్ అధికారిని నియమించి కమీషనరేట్‌కు తెలియపరచాలి.

**నమోదు చేయు సంయంలో తప్పనిసరిగా పాటించవలసిన నియమాలు:**

- సాగుదారు రైతు యొక్క ఆధార్ నంబరు నమోదు చేయాలి.
- సర్వేనంబరు యొక్క జియో కోఆర్డినేట్స్ ఉంటాయి కనుక నమోదు ప్రక్రియ తప్పనిసరిగా పంట వేసిన క్షేత్రము నుండి మాత్రమే నమోదు చేయాల్సి ఉంటుంది.
- నమోదు ప్రక్రియలో పట్టాదారే సాగు చేస్తున్నప్పుడు వాని వివరములు నమోదు చేయవలసిన ఉంటుంది కాని పట్టాదారు, సాగుదారు వేరువేరుగా ఉన్న విషయంలో సాగుదారు వివరములు మాత్రమే నమోదు చేయాలి.
- సాగుదారు సాగుచేయు అన్ని పంటల వివరాలు ఇ–కర్షక్‌లో నమోదు చేయవలసి ఉంటుంది. అనగా వ్యవసాయ, ఉద్యానవన, Fodder Crops మరియు పట్టుపరిశ్రమ పంటలన్నింటిని నమోదు చేయాలి.

- అంతర పంటలు నమోదు చేయునపుడు అంతరపంటలుగా వేసిన పంటలు నిష్పత్తి క్రమములోనే పంట పేరు నమోదు చేయాలి.

  ఉదా: 7 వరసలు వేరుశనగ 1 వరుస కంది ఉంటే

  7:1 వేరుశనగ : కంది అవుతుంది.

  3 వరసలు ప్రత్తి 1 వరస కంది ఉంటే

  3:1 ప్రత్తి: కంది ఉంటుంది.

- ఉద్యాన పంటల యందు అంతర పంటలుగా ఉంటే వేసిన రెండు పంటలకు పూర్తి విస్తీర్ణం నమోదు చేయాలి.

  ఉదా: 1 ఎకరం విస్తీర్ణంలో కొబ్బరి మరియు కోకోవా పంటలు వేసినట్లయితే 1 ఎకరం కొబ్బరి 1ఎకరం కోకోవాగా నమోదు చేయాలి. ఇది ప్రస్తుత యాప్‌లో మిశ్రమ పంటలు అనే ఆప్షన్‌లో పొందు పరచబడినది.

  ఉదా: క్రొత్తగా 1 ఎకరంలో వేసిన ఏదైనా పండ్ల తోటలో అంతర పంటగా వ్యవసాయ పంటలు (ఉదా: మినుము, పెసర, వేరుశనగ మొదలగునవి) వేసినా కూడా ఈ కేటగిరీ క్రింద మాత్రమే నమోదు చేయాలి. అంటే పండ్లతోట విస్తీర్ణం 1 ఎకరం అంతరపంట విస్తీర్ణం 1 ఎకరంగా నమోదు చేయాలి.

- ఒక రైతు ఒకే సర్వేనంబరులో ఉన్న విస్తీర్ణము మొత్తంలో ఒకటి కంటే ఎక్కువ పంటలు వేసినపుడు add crop ఆప్షన్ నందు వేసిన పంటల విస్తీర్ణము ప్రకారం విడివిడిగా నమోదు చేసి విడివిడిగా ఫోటో అప్‌లోడ్ చేయు ఆప్షన్ ఉంది.
- వెబ్‌లాండ్‌లో గాని, సి.సి.ఆర్.సి లోగాని రైతు పేరు లేకుండా ఉండి పంట నమోదు ప్రక్రియలో అట్టి రైతు వచ్చినపుడు పూర్తి ఆధారలను పరిశీలించి తృప్తి చెందిన తరువాత (add farmer) ఆప్షన్‌లో నమోదు చేయాలి.
- కౌలు రైతుల నమోదు ప్రక్రియలో తనకు సర్వేనంబరు, ఖాతా నంబరు తెలిసిఉండదు. కాని తాను సాగు చేస్తున్న భూ యజమాని పేరు ఆధారంగా సెర్చి ఆప్షన్‌ను తీసుకొనే వీలు కల్పించుట వలన ఆ విస్తీర్ణము తాలూకు వివరములు నమోదు చేసుకొని వచ్చును.
- కౌలు రైతులకు సి.సి.ఆర్.సిలు ఇప్పించుటకు భూయజమాని రైతులను వీలు అయినంత వరకు తగిన భరోసాతో ఆమోదం కొరకు ప్రయత్నం చేయవలసి ఉంటుంది. అయినప్పటికీ సదరు భూ యజమాని తిరస్కరించినపుడు వాస్తవ సాగుదారు (అనగా కౌలు దారు) వివరములు తప్పని సరిగా నమోదు చేయవలసి ఉంటుంది.
- దీర్ఘకాలిక పంటలు అనగా పండ్లు, పూల తోటలు నమోదు విషయంలో వయస్సు నమోదు చేయు ఆప్షన్ పంట విత్తన తేదీతో పాటుగా ఇవ్వడం జరిగింది.
- నమోదు చేయు అధికారి పంటల నమోదు ఆఫ్‌లైన్ నందు నమోదు చేసి తప్పులు సవరించి

ఇంటర్‌నెట్ ఉన్న ప్రదేశంలో దానిని ఆఫ్‌లోడ్ చేసే అవకాశం కల్పించబడుటచేత అప్‌లోడ్ చేసే డేటా నందు తప్పులు దొర్లటానికి అవకాశాలు తక్కువగా ఉంటాయి.

- ఒక రోజుకు 75-100 రికార్డులు మాత్రమే నమోదు చేయటానికి వీలు కల్పించడం మూలంగా నమోదు చేయు అధికారి అత్యంత జాగరూకత వాస్తవ విషయాలు నమోదు చేయటానికి అవకాశం కలదు.
- గోదావరి డెల్టా /కృష్ణా డెల్టా ప్రాంతాలలో వరి పొలం గట్ల మీద వేసిన ఉద్యాన పంటల చెట్ల సంఖ్యను నమోదు కొరకు ఆప్షన్ కల్పించడం జరిగింది.
- నమోదు ప్రక్రియ పూర్తి అయిన తరువాత సదరు జాబితాను గ్రామ సచివాలయ పరిధిలో ప్రచురించి, ఫిర్యాదులు స్వీకరించి తగిన సవరణలు చేసుకొని తిరిగి అప్‌లోడ్ చేయు విధానము కూడా ఏర్పాటు చేయటం జరిగింది.
- ప్రస్తుత నమోదు ప్రక్రియలో ఇ.కె.వై.సి విధానమును జోడించటం ముఖ్యమైనది. నమోదు చేసిన ప్రతీ రైతు యొక్క బయోమెట్రిక్ విధానము దార్వరా బొటనవేలు ముద్ర తీసుకొనటం వల్ల ప్రతి రైతు వాస్తవ సమాచారము నమోదు అవుతుంది.
- అర్బన్ ప్రాంతాలలో కలిసిన రూరల్ ప్రాంతాల తాలూకు పంటల నమోదు ప్రక్రియ ఆయా పరిసర ప్రాంతాలలో పనిచేస్తున్న VAA/VHA/VSAలతో నమోదు చేయవలసి ఉంటుంది.
- జె.డి.ఎ. వారి కార్యలయం నుండి నోడల్ అధికారి, ఎ.డి.ఎ కార్యాలయంలో ఉన్న డేటా ఎంట్రీ ఆపరేటర్స్ వారు ఎప్పటికప్పుడు నమోదు ప్రక్రియను రోజు వారి పర్యవేక్షించి, క్షేత్రస్థాయిలో ధృవీకరణ నిర్వహించవలసి ఉంటుంది.
- ఈ విధంగా నమోదు చేసిన డేటాను మనము మున్ముందు వివిధ పథకాల నిర్వహణలో ఉపయోగించడం జరుగుతుంది. అనగా పంటల బీమా తాలూకు నష్టపరిహారం, వివిధ ప్రకృతి వైపరీత్యాల వలన జరుగు పంట నష్టము తాలూకు పెట్టుబడి రాయితీ, ఇతర అన్ని రాయితీలు, రైతుల నుండి పంటల కొనుగోలుకు సంబంధిచిన విషయంలోను దీనిలో నమోదైన రైతుల నుండి మాత్రమే తీసుకొనబడుతుంది.
- నమోదు ప్రక్రియ సజావుగా జరగటానికి నమోదు ప్రక్రియకు ముందు గ్రామములో రైతులందరికి తెలిసే విధంగా దండోరా వేయించినట్లయితే నమోదు ప్రక్రియలో రైతుల భాగస్వామ్యం ఎక్కువగా ఉండేటట్లు చూసుకొన వచ్చును.
- పంట నమోదు ప్రక్రియ యొక్క ఆవస్యకత గురించి రైతులకు అవగాహన కల్పించటం ఎంతైనా అవసరం ఉంది. కావున అందుబాటులో ఉన్న అన్ని మాద్యమాల ద్వారా ఈ విషయాన్ని రైతులకు అవగాహన కల్పించవలసి ఉంటుంది.
- నమోదు ప్రక్రియకు సంబందించి VAA/VHA/VSA మరియు VRO లకు లాగిన్ పాస్‌వర్డ్ ఇవ్వబడుతుంది. అదనంగా MAO, ADA JDA, HO, ADH,DDH లకు కూడా లాగిన్ పాస్‌వర్డ్ ఇవ్వబడుతుంది.

- ఏదైనా పంటల నమోదు ప్రక్రియలోతప్పులు దొర్లటం గమనించినపుడు జె.డి.ఎ ఆఫీస్‌నందు నియమింపబడిన నోడల్ అధికారి అనుమతితో మాత్రమే సవరణ చేయటానికి అవకాశం కల్పించబడినది.
- ఒకే పంట సీజన్‌లో తక్కువ పంట కాలం ఉన్న పంటలు 2-3 పంటలు వేసిన విస్తీర్ణము కూడా నమోదు చేయబలసి ఉంటుంది. (ఉదా. ఆకు కూర పంటలు వేపినపుడు 30-40 రోజులలో ఒక పంట పూర్తి అయి మరో పంట వేసినపుడు ఇటువంటి పరిస్థితి ఉంటుంది). మొదటి పంట, రెండవ పంట, మూడవ పంట లనే ఆప్షన్‌తో నమోదు చేయవలసి ఉంటుంది.